# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో


పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 177 బుధవారం 31 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5

2లో

## వయనాడ్ విలయంలో పెరుగుతున్న మృతులు

- 107కి చేరిన మృతుల సంఖ్య.. మరింత పెరిగే ఛాన్స్
- బాధితులకు సమీప ఆస్పత్రుల్లో చికిత్స
- సహాయక చర్యలకు అడ్డంకిగా వర్షాలు

# తెలంగాణ రైతులకు తీపి కబురు

- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల
- రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం అన్న సిఎం రేవంత్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ. 14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం

మిగతా 2లో :




## వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

- అన్ని రాయితీలు వారికి ఇవ్వాలి : కూనంనేని

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయి తీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ. వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌కు రైస్ మిల్లర్లు రూ. 53 వేల

మిగతా 2లో...

## సుదీర్ఘ ప్రసంగాలు తగవు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో ప్రవేశపెట్టారు. మరో 19 పద్దులపై చర్చ చేపట్టారు. వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, పర్యాటక, క్రీడాశాఖల పద్దులపై చర్చించారు. సోమవారం నాటి సమావే

మిగతా 2లో...




## పవన్‌పై వైసీపీ కేసు.. హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతితెలంగాణ ముచ్చట్లు : గ్రామ వార్డు సచివాలయ వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని కేసు నమోదు చేసేందుకు వైసీపీ ప్రభుత్వం గతంలో అనుమతి ఇచ్చింది. అయితే ఈ

2లో



## వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

- మృతుల కుటుంబాలకు 2 లక్షల పరిహారం
- అండగా ఉంటామని సిఎం విజయ్‌కు హామీ

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : కేరళలోని వయనాడ్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలకు మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారు జామున కొండ చరియలు విరిగిపడటంతో 70మంది వరకు మంది జలసమాధి అయ్యారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

మిగతా 2లో...

## వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన



- తక్షణం సహాయచర్యలపై లోక్‌సభలో ప్రస్తావన
- అదనపు పరిహారం అందించాలని వినతి

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : వయనాడ్‌లో విషాదంలోపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దాదాపు 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. అదనపు పరిహారం అందించాలని కోరారు. వయనాడ్ విషాదం నేడు పార్లమెంట్‌లోని లోక్‌సభలో చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత

మిగతా 2లో

## బిఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు దక్కని న్యాయం

- తన తండ్రి పోడు రైతు కావడంతో చట్టబద్దంగా భూ పట్టా
- అసెంబ్లీలో విమర్శలకు సీతక్క ఘాటు సమాధానం



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూము ల చట్టాల ద్వారా ఎస్టీల కు 2006లో లబ్ది చేకూర్చిందని మంత్రి సీతక్క తెలిపారు. తన తండ్రి పోడు రైతని, ఏళ్లుగా పోడు చేసుకుంటూ బతుకు నతున్నడని, నేటికీ కొండలు,గట్టల్లోకి వెళ్లి కాయకష్టం చేస్తున్నా రని అన్నారు. ఈ క్రమంలోనే చట్టబద్దంగా తనతండ్రికి పోడు పట్టా లభించిందే తప్ప.. నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా కావడం వల్ల కాదని అన్నారు. దీనిపై ప్రభాష్యాలు చెప్పేవారు, గిరిజనుల ను అవమానించడమే అవుతుందన్నారు. శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడారు.

## రేవంత్‌కు రివర్స్ షాక్..!




## వారంతా మళ్లీ బీఆర్ఎస్‌లోకి..?

తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును..

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## వికసించని మన పారిశ్రామిక భారతం!

వికసిత భారత్! దీని గురించి జరిగే ప్రచారం అంతా ఇంతా కాదు. సమావేశాలు, గోష్ఠులు, లక్ష్య ప్రకటనలు, విధానాల రూపకల్పనలు.. ఎటుచూసినా వికసిత భారత్ వైపే దేశం కదులుతున్నట్లుగా ప్రచారం హోరెత్తుతోంది. రాజకీయ దృష్టితో దీన్ని ప్రచారపటాటోపంగా కొట్టివేయటం తేలిక. భిన్న రాజకీయ దృక్పథంతో పెదవి విరవటమూ కష్టం కాదు. వీటికి మించి వికసిత భారత్ భావన సాధ్యాసాధ్యాలను అర్థం చేసుకోవాలంటే చాలా విషయాలను స్పృశించాలి. అందుకు మన ఆర్థికాభివృద్ధి చరిత్రలోకి వెళ్లాలి. అదెంత వేగంతో నడిచిందో చూడాలి. ఆ వేగం ఆశించిన రీతిలో కాకుండా అరకొరగా ఉంటే కారణాలను వెతకాలి. ఆర్థిక వికాసానికి, మేధో వికాసానికి సంబంధాలను చూడాలి. అసలు ఈ రెండిటికీ బంధనాల్లాంటివి ఉంటే అవెందుకు ఏర్పడ్డాయో విశ్లేషించాలి. మూడు రోజుల క్రితం దిల్లీలో నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధానమంత్రితో పాటు సీఎంలూ పాల్గొన్నారు. 2047 నాటికి మన ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యానికి అనుగుణంగా విధానాలను రూపొందించుకుని, అడ్డంకులను తొలగించుకోవాలని సమావేశం అభిప్రాయపడింది. స్వాతంత్ర్యం పొందిన వందేళ్ల నాటికి (2047) మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండాలన్నదే వికసిత భారత లక్ష్యం. లక్ష్యం ఘనంగా పెట్టుకోవటంలో తప్పులేదు. 1950 నాటికి ఆర్థికంగా భారత్‌తో సమానస్థాయిలో ఉన్న కొన్ని దేశాలు చాలా ముందుకు వెళ్లాయి. ఆగ్నేయాసియా, చైనాల ఆర్థిక చరిత్ర చూస్తే ఇదే అర్థం అవుతుంది. బంగ్లాదేశ్‌ను పరిశీలించినా కొన్ని రంగాల్లో ఆ దేశం ముందుకు వెళ్లింది. మానవాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇది స్పష్టంగా కనపడుతుంది. 2024లో బంగ్లాదేశ్ తలసరి జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) 2,529 డాలర్లు. దారిద్ర్యరేఖ (రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం) దిగువన అయిదు శాతం ప్రజలే ఉన్నారు. సగటు ఆయుర్దాయం 74 ఏళ్లు. శ్రామికశక్తిలో బంగ్లా మహిళల వాటా 43 శాతం ఉంది. ఆ దేశంతో పోల్చితే భౌగోళికంగా భారత్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయి. అయినా కొన్ని విషయాల్లో వెనుకబడే ఉంది. భారత్‌లో తలసరి జీడీపీ 2484.8 డాలర్లు ఉంటే, దారిద్ర్య రేఖకు దిగువున 12.9 శాతం (2021 నాటికి) ప్రజలు ఇప్పటికీ జీవిస్తున్నారు. మన సగటు ఆయుర్దాయం 68 ఏళ్లే. ఇక శ్రామికశక్తిలో మహిళల వాటా (37శాతం) బంగ్లాతో పోల్చితే తక్కువ. తాజా మానవాభివృద్ధి సూచికలో సైతం బంగ్లాదేశ్ కంటే (129) అయిదు పాయింట్లు (134) దిగువునే ఉన్నాం. ఇప్పుడు మరికొన్ని దేశాలను చూద్దాం. 1970ల నాటికి సింగపూర్ పరిస్థితి దయనీయంగా ఉండేది. ప్రస్తుతం ఆ దేశ వార్షిక తలసరి జీడీపీ 88450 డాలర్లు. మలేసియా కూడా మంచి స్థితిలోనే (13310) ఉంది. థాయిలాండ్ (7810), చైనా (13140), దక్షిణ కొరియా (34165), భూటాన్ (4010), ఐర్లండ్ (106,060), డొమినికన్ రిపబ్లిక్ (11170).. ఇట్లా ప్రత్యక్ష, పరోక్ష వలస పాలన నేపథ్యం ఉన్న దేశాలను తీసుకున్నా ఎంతో ముందుకు వెళ్లిన పరిస్థితి కనపడుతుంది. ఐర్లండ్‌కు 1922లో బ్రిటన్ నుంచి స్వేచ్ఛ లభించినా 1970ల వరకూ పేద దేశంగానే ఉండేది. ఆ తర్వాత బ్రిటన్‌ను అధిగమించింది. ప్రస్తుత ఐర్లండ్ తలసరి జీడీపీతో పోల్చితే బ్రిటన్ తలసరి జీడీపీ సగం కంటే తక్కువగానే ఉంది. అశించిన స్థాయిలో భారత్ గణనీయంగా ఆర్థికాభివృద్ధిని సాధించలేక పోవటానికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధిలో మనం పెట్టుకున్న లక్ష్యాలను సాధించలేదు. 1950ల నుంచి ఇప్పటి వరకూ జీడీపీలో పారిశ్రామిక రంగం వాటా 20 శాతానికి దాటిన సందర్భాలు అరుదనే చెప్పాలి. వాటా పెరగటం కంటే తరిగిన సంవత్సరాలు కూడా ఉన్నాయి. ఇప్పుడూ ఒకప్పుడూ అగ్రరాజ్యాలుగా ఉన్న దేశాలన్నీ పారిశ్రామిక రంగంలో గణనీయ అభివృద్ధిని సాధించిన తర్వాతే ఆ స్థాయికి చేరుకున్నాయి. 1950ల నుంచి పారిశ్రామికాభివృద్ధి పరంగా మనం సరైన గాడిలో నడిచిన సందర్భాలు చాలా తక్కువ. దీనిమీద ప్రముఖ ఆర్థికవేత్త సుమిత్ కె.మజుందార్ తన 'లాస్ట్ గ్లోరీ-ఇండియాస్ క్యాపిటలిజం స్టోరీ' అన్న పుస్తకంలో మంచి విశ్లేషణే చేశారు. 2013-2014 వరకూ సుమిత్ చేసిన పరిశీలనలో ఒకటి మాత్రం స్పష్టంగా వెల్లడైంది. 1950ల నుంచి 2013- 14 వరకూ అంటే 63 ఏళ్ల కాలంలో సేవలరంగమే ప్రధాన పాత్ర వహించింది. ఆ కాలం నాటి సేవల రంగం వార్షిక సగటు వాటా 48 శాతం ఉంది. ఆర్థిక సంస్కరణలతో (1991) సేవలరంగం మరింత ఊపందుకున్న మాట నిజమే. అంతకు ముందు కూడా దాని ప్రాధాన్యం తక్కువ కాదు. ఇక ఇదే కాలంలో పారిశ్రామికరంగం వార్షిక సగటు వాటా 18 శాతానికి మించలేదు. వ్యవసాయం వాటా 34 శాతం వరకూ ఉంది. 63 ఏళ్ల సగటును కాకుండా 2010 తర్వాత పరిస్థితినే తీసుకుంటే వ్యవసాయ రంగం వాటా (14శాతం) బాగా తగ్గిపోయింది. అదింకా క్షీణిస్తూనే ఉంది. దీనికి బదులు పారిశ్రామిక రంగం వాటా పెరిగిందా? అంటే అదీ లేదు. యథాప్రకారం సేవల రంగం (66శాతం) వాటానే విపరీతంగా పెరిగింది. స్పష్టంగా చెప్పుకోవాలంటే వ్యవసాయరంగ ఆధిక్యత నుంచి సేవలరంగం ప్రాబల్యంలోకి మన ఆర్థిక వ్యవస్థ అడుగుపెట్టింది. దీర్ఘ దృష్టితో చూస్తే దేశంలో పారిశ్రామిక రంగం ఎప్పుడూ ఆధిక్యతను ప్రదర్శించ లేదు. అందుకే పారిశ్రామికా భివృద్ధికి చేదోడువాదోడుగా నిలిచే మేధోవికాసమూ మనకు అరకొరగానే జరిగింది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనదంటూ చెప్పుకోదగిన ప్రభావిత ఆవిష్కరణలూ కనపడలేదు. ఆ ఆవిష్కరణలతో సమాంతరంగా పెంపొందే శాస్త్రీయ ఆలోచనా విధానమూ సమగ్రంగా బలపడలేదు.

### వయనాడ్ విలయంలో

## పెరుగుతున్న మృతులు

తిరువనంతపురం,తెలంగాణ ముచ్చట్లు : కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 107 దాటింది. రాష్ట్రంలో కేవలం 24 గంటల్లో 372 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ విలయంలో 63 మంది జలసమాధి అయ్యారు. సుమారు 100 మందిదాకా గాయపడ్డారు. వారు మెప్పడిలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు స్థానిక అధికారలు వెల్లడించారు. ఇక పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారంతా శిథిలాల కింది నుంచే తమ ఆత్మీయులకు ఫోన్ చేసి తమను కాపాడండి అంటూ విలపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను స్థానిక మీడియా టీవీల్లో ప్రసారం చేస్తోంది. మెప్పడి, ముందక్కాయి పట్టణం, చూరల్ మాలాలో మంగళవారం తెల్లవారుజామున ఈ విలయం సంభవించింది. తొలుత రాత్రి ఒంటి గంటకు ముంద క్కాయి పట్టణంలో భారీ వర్షం కారణంగా కొండ చరియ లు విరిగిపడ్డాయి. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్న సమయంలోనే.. చూరల్‌మాలాలో తెల్లవారుజామున 4 గంటలకు మట్టిచరియలు విరిగిపడ్డాయి. క్యాంపుగా మారిన స్కూల్‌తో పాటు సమీప ఇంళ్లలోకి నీరు ప్రవేశిం చింది. వరద నీరు, బురదతో నిండిపోయాయి. ఈ విలయంలో చూరల్ మాలా పట్టణం సగం వరకూ తుడిచి పెట్టుకుపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. చూరల్ మాలాలో బ్రిడ్జ్ కూలిపోవడంతో సుమారు 400 కుటుంబాలు అక్కడ చిక్కుకుపోయాయి. వరద కారణం గా రోడ్లు, వంతెనలు సైతం పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రెస్క్యూ ఆపరేషన్స్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక బృందం, జాతీయ విపత్తు స్పందన దళాలు, ఆర్మీ వర్షం లోనే సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. సుమారు 225 మంది సైనిక సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ 220 మందిని అధికారులు రక్షించి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వయనాడ్ విలయానికి చెందిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తీవ్రంగా ప్రవహిస్తున్న నీటిలో ఓ కారు కొట్టుకుపోయింది. ముందక్కాయిలో ఉన్న ఓ మదరసాలో 150 మంది చిక్కుకున్నారు. 4 గంటల్లోనే మూడుసార్లు కొండ చరియలు విరిగిపడడంతో.. రోడ్లు, బ్రిడ్జ్‌లు కొట్టుకు పోయాయి. రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో.. రైలు సర్వీసులను అధికారులు ఎక్కడికక్కడ నిలిపివేశారు.

## తెలంగాణ రైతులకు తీపి కబురు

రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిం దని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన ఆంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.

## వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన

రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడుతూ వయనాడ్‌లో పలుమార్లు కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు దాదాపు 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండక్కై గ్రామంలో నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో నేను చర్చించాను. అంతేకాదు.. బాధితులకు తక్షణమే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలన్నారు. వయనాడ్, పశ్చిమ కనుమల్లో గత కొన్నేళ్లుగా చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటువంటి ఘటనలు మన దేశంలో పెరిగిపోయాయి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యవరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వయనాడ్‌లో కొండచరియలు, బురద విరుచుకుపడిన ఘటనలో ఇప్పటి వరకు 63 మరణించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకరిని రక్షించాయి. ఈ బృందాలు బాధితులను నదిపై నుంచి తరలిస్తున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. హెల్త్ వర్కర్ల లీవ్‌లను తక్షణమే రద్దు చేశారు. మృతుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో.. మృతదేహాలను బంధువులకు అప్పగించేందుకు సమీప వైద్యశాలల్లో పోస్టుమార్టం పక్రియను వేగవంతం చేశారు. మరో 108 అంబులెన్స్‌లను అదనంగా వయనాడ్ తరలిం చనున్నారు. కోజికోడ్, కన్నూర్, త్రిశూర్ మెడికల్ కాలేజీల నుంచి ప్రత్యేక వైద్య బృందాల తరలింపు చేపట్టారు. అవసరాన్ని బట్టి తాత్కాలిక ఆసుపత్రి, మార్చురీ ఏర్పాటుకు సన్నాహాలు. దీంతోపాటు కేరళ మెడికల్ సర్వీస్ కార్పొరేషన్ నుంచి అదనపు ఔషధాల తరలింపునకు ఆదేశాలు.

## వయనాడ్ ఘటనపై ప్రధాని విచారం

తెలియజేశారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పనరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మోదీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితి, అక్కడ సాగుతున్న సహాయకచర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కేంద్రం నుంచి అన్నివిధాలుగా సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. మరోవైపు ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది.

## పవన్‌పై వైసీపీ కేసు.. హైకోర్టు కీలక ఆదేశాలు

కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ విషయాన్ని పవన్ తరపు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై ఈ రోజు హైకోర్ట్‌లో విచారణ జరిగింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయం పరిశీలిస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోదైన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.

## రేవంత్‌కు రివర్స్ షాక్..! వారంతా మళ్లీ బీఆర్ఎస్‌లోకి..?

బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రిప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది.

## సుదీర్ఘ ప్రసంగాలు తగవు

మంగళవారం ఉదయం 3.15 గంటల వరకు జరిగాయని ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రస్తావించారు. నిన్నటిలా సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సబ్జెక్ట్‌పైనే మాట్లాడాలని కోరారు. సోమవారం విద్యుత్ అంశంపై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగిన విషయం తెలిసిందే.

## వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. ఈ అంకెల గాడరీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఉత్తరతెలంగాణ మీద కూడా చూపాలని డిమాండ్ చేశారు. వార్ధా లేదా తుమ్మిడిహట్టీ వద్ద ప్రాజెక్టును నిర్మించవచ్చని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తుందని చెప్పారు. అవసరమైతే 8 మంది భాజపా ఎమ్మెల్యేలంతా వచ్చి ఒప్పిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కక్ష కట్టారని, జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో మహారాష్ట్రలో కలపాలని హరీశ్‌బాబు డిమాండ్ చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# సహాయం అందలేదని పిర్యాదు రావొద్దు..

**- ముందుగా వి.ఆర్.పురం,కూనవరం, మండలాల్లో కార్యక్రమం చేపట్టండి**

**- ప్రతీ కుటుంబానికి 3000/-రూపాయలు**

**- అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్..**

వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు శబరి, గోదావరి,ఉగ్రరూపం దాల్చడంతో నిర్వాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ప్రకటించిన3000/-నగదుని ప్రతీ ఒక్క కుటుంబానికి అందించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఆదేశాలు జారీచేశారు. మంగళవారం మీడియా కు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయం అందలేదని ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఎక్కడైనా పంపిణీలో అవకతవకలు జరిగినా!మా దృష్టికివస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.ముందుగా కూనవరం, వరరాచంద్రాపురం,మండలాల్లోపంపిణీ చేయాలని సూచించారు.

# గేదలకు,ఆవులకు,గొర్రెలకు, మేకలకు దాణా ఏర్పాటు చేయాలి

## రైతు మోడెం నరేశ్



వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : పశువులకు దాణా ఏర్పాటు చేయాలనిప్రముఖ రైతు మోడెంనరేష్,ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం వరరాచంద్రాపురం,మండలం రేఖపల్లి,తహాశీల్దార్ కార్యాలయంలో వెటర్నరీ జిల్లా పి.డి, మరియు డి.డి, ఏ.డి,కలిసి రేఖపల్లి, గొల్లగూడెం,వి.ఆర్.పురం, మండలం రైతుల సమస్యలని జిల్లా వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులకు విన్నవించామని ఆయన అన్నారు. ఈమండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను,ముఖ్యంగా ఈ మండలంలో వరదలవల్ల మేత లేకుండా పోయిందని ఆయన తెలిపామన్నారు. తక్షణమే పశువులకు మేత దొరకక మూగజీవాలు మృత్యువాత పడతాయని, తక్షణమే దాణా సరఫరా చేసేందుకు అధికారులు సహాయకరించాలని ఆయన కోరారు.అధికారులు స్పందిస్తూ! సిద్ధంగా ఉన్నామని రేపటికల్లా 70 టన్నులు దాణా వస్తుందని వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామని,తెలిపారు.ఈ మండలంలోఉన్న ప్రతీరైతుకు అందజేస్తామని,ఆయన అన్నారు. గేదెలకు,ఆవులకు,మేకలకు, గొర్రెలకు,కూడా దాణా ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని మోడెం నరేష్ వివరించారు. ఈసంవత్సరం వరదలు సుమారు 15 రోజుల నుంచి పొలాలన్నీ మునిగే ఉన్నాయని, కనుక మేత అనేది పూర్తిగా దొరకదు కనుక,దాణా కొరత లేకుండా చూడాలని కోరామన్నారు.ఈ అధికారులను కలిసిన వారిలో వరరాచంద్రాపురం,మండల,యాదవులు మోడెం రాజేష్, మరియు వెటర్నరీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# పలారం బండి ఊరేగింపులో పాల్గొన్న గుర్రం పవర్ గౌడ్



సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బోనాల పండుగ సందర్భంగా బన్సలాల్ పెట్ హమాలి బస్తీలో సంపత్ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏర్పాటుచేసిన ఫలహారం బండి ఊరేగింపు లో లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించిన

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ కొదుమూరి కోటేశ్వరరావు





ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలలో బాలబాలికలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని అందులో భాగంగా ప్రజలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సంకల్పంతో చేపట్టిన కార్యక్రమంలో ఈ రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాలలో పాప కొల్లు గ్రామానికి చెందిన శివాలయం కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ , జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ లికొదుమూరి కోటేశ్వరరావు స్పందించి పాఠశాలలోని సుమారు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారంగా అరటి పండ్లను అందించే వితరణ చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం మీరా సాహెబ్ గారు , ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు జిల్లాసోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోతు నవీన్ రాథోడ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని భారీ ర్యాలీ




ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులు కుటుంబాన్ని ప్రక్కన పెట్టి అన్ని తామై వీరోచితంగా పోరాటపటిమను కనబర్చారు. కానీ రాష్ట్రం సిద్ధించాక గత %ఖ.జ.=%. ప్రభుత్వ నిర్లక్ష్యధోరని వల్ల ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నష్టపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 చదరపు గజాల ఖాళీ స్థలము మరియు ఇంటి నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని మరియు ప్రభుత్వా నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క గారికి, జిల్లా మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్లకు %ణతీ.దీ.=%. అంబేద్కర్ గారి ద్వారా విన్నవించుకుంటున్నాం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మెరా రామ్మూర్తి , డోకుపర్తి సుబ్బారావు , బత్తిన మధు గౌడ్ , రవిచంద్ర చౌహాన్ , పగడాల నరేందర్ , జడల వెంకటేశ్వరావు , షేక్ నాగుల్ మీరా , భట్టు రాజేందర్ నాయక్ , మంచికంటి నరేష్ , లింగనబోయిన సతీష్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , పిట్టల నాగేశ్వరావు , మోదుగు ఆశీర్వాదాం , పసుపులేటి నరసయ్య , చేరుకుపల్లి నాగేశ్వరావు , మిర్యాల నాగరాజు , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , దేవిరెడ్డి విజయ్ , నెల్లూరి అచ్చుతా రావు , పెళ్లూరి విజయ్ కుమార్ , వీరన్న , రమేష్ నాయక్ , తీగలబంజారా సతీష్ , దరిపల్లి వీరబాబు , బురాన్ , అసిఫ్ , వసీమ్ ఖాన్ , మోతుకూరి వెంకటాచారి , జంగిపల్లి రవి , బలిన భాస్కర్ రెడ్డి , అశోక్ సింగ్ , రామకృష్ణ , కోటేష్ యాదవ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , గ్లోరీ , గద్దల స్రవంతి , అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పమ్మి రవి కళాబృందం తదితరులు పాల్గొన్నారు .

## బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కమిటీ

# సహాయ కార్యదర్శిగా భువనగిరి సందీప్ శర్మ



కూకట్ పల్లి, తెలంగాణ ముచ్చట్లు : బ్రాహ్మణ సేవా వాహిని నూతన కమిటీ ఎన్నిక లాలాపేటలోని శివ ఆంజనేయస్వామి ఆలయంలో ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఫౌండర్ మరియు అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యుల అధ్యక్షత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈసందర్భంగా 2024నూతన రాష్ట్ర కమిటీ లో భువనగిరి సందీప్ శర్మసహాయ కార్యదర్శిగా ఎన్ని కయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు నియామిక పత్రాన్ని సభా పూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా సందీప్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ శ్రేయసుకు, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. త్వరలో సంఘం ద్వారా బ్రాహ్మణులకు వివిధ సేవా కార్యక్రమంలు విస్తరింప చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పతంజలి శర్మ, ప్రధాన కార్యదర్శి అభిషేక్ శర్మ, తెలిదేవరపల్లి సీతారామశాస్త్రి ముఖ్య ప్రధాన కార్యదర్శి భాస్కరవజ్జుల వెంకటేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు రాకేష్, కార్యదర్శులు వేణుమాధవాచార్యులు, అన్నం బొట్ల రాఘవేంద్ర శర్మ, ఆవునూరు వెంకటేశ్వరరావు శ్రీకర్, పాల్గొన్నారు.





# ఉద్యోగ విరమణ పొందిన జీఎం జగన్ మోహన్

## ఘనంగా సన్మానించిన ట్రాన్స్ పోర్ట్ జిఎం కార్యాలయ సిబ్బంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : తెలంగాణ ముచ్చట్లు : కొత్తగూడెం ట్రాన్స్ పోర్ట్ జీఎంగా పనిచేసి పదవీ విరమణ సందర్భంగా జిఎం ఈఅండ్ఎం ట్రాన్స్పోర్ట్ ఎస్ జగన్ మోహన్ రావును కొత్తగూడెం జీఎం ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో సూపర్డెంట్ ఇంజనీర్ రాంశేషయ్య ఆధ్వర్యంలో ఐఎన్టీయుసి కార్పొరేట్ ట్రెజరర్ వివిఎన్ స్వామి, ఆఫీస్ సూపర్డెంట్ లక్ష్మినారాయణ, జేఈ నాగరాజు ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో అంతా కలిసి ఘనంగా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ట్రాన్స్పోర్ట్ జీఎంగా పదవి విరమణ చేస్తున్న జగన్ మోహన్ రావు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాగ మల్లేశ్వేరావు, లక్షినారాయణ, భద్రం, మహేష్, సలీం, ఖుర్షీద్, కృష్ణ, చిట్టీబాబు, గోవర్ధన్, ముత్తయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బందెల దొడ్డి పాట నిర్వహించండి

## పశువుల కాపుకు చర్యలు చేపట్టండి



వి.ఆర్.పురం ప్రతినిధి, చింతూరు, తెలంగాణ ముచ్చట్లు :బందెల దొడ్డి పాట నిర్వహించి,పశువులు కాపుచేయు టకు,పంచాయతీ సర్పంచ్ పూనెం సరోజిని,సెక్రటరీ శివ ప్రసాద్,వెంటనే చొరవ తీసుకోవాలని రేఖపల్లి రైతులు వేటకాని మల్లయ్య,కొట్టి కన్నం రాజులు, వినతిపత్రం సమర్పించా ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రేఖపల్లి, గ్రామపంచాయతీ పరిధిలోవరివ్యవసాయం,మొదలు పెట్టారని రైతులు పశువులుకాపు పట్టాలని,వారు కోరారు. బందెలదొడ్డి పాట, నిర్వహించి పంటలను కాపాడే బాధ్యత తీసుకోవాలని సూచించారు. పంచాయితీలో సగానికి పైగా భూమి వర్షదారమైన పంటలే, రేఖపల్లి పంచాయతీ రైతులు జూలై నెలలోనే పంట వేసుకుంటారు. లేకపోతే పంటలకు నీటిఎద్దడి ఎక్కువగా వుండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అలాగే నారు మడిలోవున్నవరినారు మళ్లను, వరినాట్లను,చుట్టూ పక్కల పశువులుపాడు చేస్తున్నాయని,వెంటనే బందేలదొడ్డి పాట నిర్వహించి పశువులను కాపుచేయువిధంగా చర్యలు చేపట్టాలని,రేఖపల్లి రైతులు విజ్ఞప్తి చేశారు.ఈవినతిపత్రం సమర్పించినవారిలోవేటకాని సూరిబాబు,కొట్టి కన్నంరాజులు, బాలకృష్ణ,వేటకాని సత్యనారాయణ,వీర్ల నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులతో సహపంక్తి భోజనం

సోమల, తెలంగాణ ముచ్చట్లు : సోమల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించారు.శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శ్రీరాములు, శివ రత్నమ్మ, ఎల్లయ్య, హరినాథ్, కరుణానిధి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
బుధవారం 31 -07- 2024



# అక్రమంగా చర్చి కూల్చివేత

- గత 14 సంవత్సరాలుగా కొనసాగుతున్న మందిరం అక్రమంగా కూల్చిన రెవెన్యూ అధికారులు
- ఈ స్థలానికి గ్రామపంచాయతీలో పర్మిషన్ కరెంట్ బిల్లు ఇంటి నెంబర్ కూల్చిన వైనం
- మొట్టమొదటిసారి ఈ ప్రాంతంలో క్రైస్తవ మందిరం కూల్చివేతకు గురి
- పై అధికారులకు మా గోడును వెళ్లబుచ్చుకుంటాం అంటున్న మండల పాస్టర్ యూనియన్







**స్టేషన్ ఘనపూర్ :తెలంగాణ ముచ్చట్లు :** ఎన్నో ఏళ్లుగా క్రైస్తవులు ప్రార్థన నిర్వహించుకుంటున్న ప్రార్థన మందిరాన్ని రెవెన్యూ అధికారులు కూల్చి వేయడం సరైనది కాదని అన్ని విధాల పర్మిషన్లు ఉన్నప్పటికీ క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మందిరాన్ని కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటున్న నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు దేవవరం. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల్ పరిధిలోని నమిలిగొండ గ్రామ శివారు సర్వేనెంబర్ 175 లో ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్ నిర్మించారంటూ కూల్చివేసిన అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించిన నియోజకవర్గ పాస్టర్లు ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు దేవవరం మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసుకున్న చర్చికి గ్రామపంచాయతీ సభ్యులు తీర్మానం చేసిన తర్వాతనే వారి పర్మిషన్తో నిర్మాణం చేపట్టామని ఇంటి పన్ను కరెంటు బిల్లు గత 14 సంవత్సరాల నుంచి కడుతున్నామని అన్ని విధాల పర్మిషన్లు ఉన్నప్పటికీ అధికారులు ఏ విధంగా అక్రమ నిర్మాణం అని కూల్చి వేసారోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా రెవెన్యూ అధికారులు ఇలా ఎందుకు అర్థం కావడం లేదని నిరుపేద విశ్వాసులు ఎంతో కష్టపడి నిర్మించుకున్నటువంటి ఒక చిన్న మందిరం ఎలాంటి నోటీసు లేకుండా రెవెన్యూ అధికారులు నిర్దాక్షిణ్యంగా కూలగొట్టడం వల్ల మందిరానికి వచ్చే విశ్వాసులు రోడ్డున పడే పరిస్థితి యధావిధిగా ఆరాధన జరిగించుకోవాలంటే రోడ్డుపై చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది మన రాష్ట్రంలో అక్కడక్కడ చెదురు మదురు సంఘటనలు కొందరు మత విద్రోహ శక్తుల ద్వారా జరుగుతున్నట్టుగా చూస్తున్నామే గాని ప్రభుత్వ అధికారులే స్వయంగా చర్చిలను కూల్చడం ఇదే మొదటిసారిగా చూస్తున్నామన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం అధికారులు రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి క్రైస్తవులకు న్యాయం చేయాలన్న మండల ఫెలోషిప్ అధ్యక్షుడు దేవవరం కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పులి.శ్యాంసుందర్, కె.ఫిలిప్, సెక్రటరీ ప్రవీణ్, పాస్టర్ తిమోతి, ప్రభు, చరణ్, వెంకటస్వామి, సేవక్, ప్రభుదాస్, కరుణాకర్, రాజు, సదానందం, రఘు, ప్రశాంత, వంశీ, సంఘు పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

## డి.ఆర్.ఎం.,గుంటకల్ కలసిన మజ్దూర్ యూనియన్ సి.ఆర్.ఎస్., బ్రాంచ్ నాయకులు



**రేణిగుంట, తెలంగాణ ముచ్చట్లు :** సి.ఆర్.ఎస్., సమస్యలను పరిష్కరించ వలసినదిగా హౌస్ రెంట్ అలవెన్స్ జెడ్ నుంచి వైగా అనగా 10% నుండి 20% గా పెంచమని, ఫ్లవర్ మిల్ దగ్గర సబ్వే ఎత్తు వెడల్పును పెంచమని రైల్వే ఇన్స్టిట్యూట్, రైల్వే కళ్యాణ మండపాన్ని,35 యూనిట్ల కోటర్స్ ను కొత్తగా నిర్మించమని. పాత కోటర్స్ రిపేర్ చేయించి, దోమల దూరకుంట మెస్సులు, స్కూటర్ స్టాండ్లు, ప్రహరీ గోడ మరియు కాలనీ రోడ్లు మెయిన్ రోడ్లు వేయమని. తిరుచానూరు రైల్వే స్టేషన్ నందు కంప్యూటర్ రిజర్వేషన్ సెంటర్ ను నిర్మించాలని మరియు గరుడాద్రి సప్తగిరి ఎక్స్ప్రెస్లను నిలుపుదల చేయాలని రైల్వే హాస్పిటల్ నందు స్పెషలిస్ట్ డాక్టర్లను ఖాళీగా ఉన్నప్పుడు ఒక డాక్టర్ని అడిషనల్ గా ఐదు మంది అటెండర్లను సెలెక్ట్ చేయాలని మరియు క్యాంటీన్ ఫెసిలిటీ కల్పించమని . టాటా క్యాన్సర్ హాస్పిటల్, నారాయణాద్రి , బర్డ్స్, స్వర్ణామృత డెంటల్ మరియు అరవింద్, అగర్వాల్ ఐ హాస్పిటల్స్ కు రెఫ్ఫరెల్ ఇచ్చి ఫ్రీగా చూడమని. డిమాండ్ చేయగా అందులకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ లిసెక్రటరీ బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ముని కుమార్, మునిరాదయ్య, హెన్రీ పాల్, చంద్రనాయక్, దిలీప్, గాండీవన్,తిలక్ కుమార్ రెడ్డి, నరేంద్ర, హరీష్, ముని రామయ్య, నాయుడులిమొదలగు వారు పాల్గొన్నారు.


## ఏసమస్య అయినా నేరుగా తన దృష్టికి తీసుకురండి నేను పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్



**పూతలపట్టు, తెలంగాణ ముచ్చట్లు :** కార్యకర్తలకు ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకురండి పరిష్కార మార్గం చూపిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో కన్వీనర్ ఎన్ పి జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారుపాళ్యం ప్రజా ప్రతినిధులు సహకారంతో మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలోనూ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు టిడిపి అంటేనే అభివృద్ధి ప్రజలకు తెలియాలని తెలిపారు అనంతరం వికలాంగులు, వృద్ధులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని విన్నతిపత్రం అందించారు. ముఖ్యంగా డ్రైనేజీ త్రాగునీరు విద్యుత్ సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారుగత ప్రభుత్వంలో తమకు ఫించన్ రానివ్వలేదని, అర్హత కలిగినా తమను అనర్హులుగా ప్రకటించారని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంఛార్జ్ ధరణీ నాయుడు,ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామసముద్రంలో వారపు సంత వేలం పాట



**రామసముద్రం, తెలంగాణముచ్చట్లు :** రామ సముద్రం లో సంత, బస్టాండ్ను వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ కవితమ్మ ,పంచాయతీ కార్యదర్శి విద్యావతి తెలిపారు. స్థానిక సచివాలయం-2 వద్ద ఉదయం 11గంటలకు వేలం పాట ఉంటుందన్నారు. ఆగస్టు ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు వేలం పాటదారులకు హక్కు ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు సంతకు రూ. లక్ష, బస్టాండ్ కు రూ. 75వేలు దరావత్తు చెల్లించాలన్నారు.



## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో గంగిశెట్టి రాకేష్, 20 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె. ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. రఘునాధపాలెం మండలానికి చెందిన 10 ఏళ్ల బాలిక 2022 నవంబర్ 26 న స్కూల్ నుంచి ఇంటికి వచ్చి ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై రఘునాధపాలెం మండలం, బూడిదంపాడు గ్రామానికి చెందిన గంగిశెట్టి రాకేష్ బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారీ కూలీ పనుల వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2022 నవంబర్ 27 న స్థానిక రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జి.హరీందర్ రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఏసీపీ అంజనేయులు, భస్వారెడ్డి, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ జి.రవి కిషోర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, బి. రామూర్తి ఎస్ఐ,కె.శ్రీనివాసరావు హెచ్సి, కె. మోహన్ రావు హెచ్సి హోమ్ గార్డు అయ్యూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## శిక్షా సప్తాహ్ లో భాగంగా తిధి భోజనం



**నాగలాపురం, తెలంగాణ ముచ్చట్లు :** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్లో మంగళవారం శిక్షా సప్తాహ్లొ బాగం విద్యార్థులకు తిధి బోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలిసి పాఠశాల ప్రాంగణలో కలిసి వడ, పాయసములతో రుచి కరమైన బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అక్షర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రేమకుమార్ విద్యార్థులు బోజనాలకు దాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాబయ్య, జనార్ధనరాజు, ప్రధానోపాద్యాయులు కస్తూరయ్య, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అప్పి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

**తెలంగాణ ముచ్చట్లు :** వెదురు కుప్పం మండలం ఆళ్ల మడుగు పంచాయతీ ఆళ్లమడుగు గ్రామం నందు మొన్నటి రోజున సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథరెడ్డి తండ్రి మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి అప్పి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తూ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆ కుటుంబాన్ని ఓదార్పు ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగింది. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వెంట రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు గణపతి రెడ్డి, ఎక్స్ వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# వరద బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు



కుక్కునూరు డివిజన్,తెలంగాణ ముచ్చట్లు : వేలేరుపాడు మండలం లో ఈ నెల 18 తేదీపెద్దవాగు ప్రాజెక్ట్ వరద వలన సర్వం కోల్పోయిన కమ్మారిగూడెం, మేడిపల్లి గ్రామాలలో ఆంద్రప్రదేశ్ బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు బొల్లిన నిర్మలకిశోర్ ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, జిల్లా సెక్రటరీ జట్లా రాంబాబు. చట్రతి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి చాట్రతి యుగంధర్ జనరల్ సెక్రటరీ కట్ట సత్యనారాయణ, బీసీ మోర్చా బీసి రాష్ట్ర కార్యదర్శి మొదేపల్లి నాగు ఏలూరు పార్లమెంటు కన్వీనర్ కృష్ణ ప్రసాద్ కాంచన మాల.నియోజకవర్గంనాయకులు మండలం అధ్యక్షులు మంగళవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగాబిజెపి నాయకులుకమ్మరిగూడెం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందుతున్నాయా లేదా అని వరద బాధితులను అడిగి తెలుసుకోవడం జరిగినది..ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందజేస్తున్నారు అని గ్రామస్తులు తెలిపారు.అదేవిధంగా గ్రామస్తులు అందరు మేము ప్రతి సంవత్సరం వరదల సమయంలో భయంగా బ్రతకాల్సి వస్తుంది మమ్మల్ని మెట్ట ప్రాంతాల్లో తరలించి గృహాలు నిర్మిస్తే అక్కడే ఉ ఒటామని తెలిపారు.దీనికి స్పందించిన నాయకులు కేంద్ర బీజేపీ నాయకుల దృష్టికి తీసుకు వెళ్తామని తప్పకుండా మీ హామీ నెరవేరుస్తమని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అయిన బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,బీజేపీ ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ, జనరల్ సెక్రటరీ బాలకృష్ణ జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శులు కొవ్వాల క్రాంతి,సుధాకర్,మోహన్,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, తెలంగాణ ముచ్చట్లు : స్వచ్ సర్వేక్షన్ 2024 "సఫాయి అప్నావో, బిమారీ భగావో" కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి ప్రారంభించారు. వైద్య శిబిరం లో ఉచితంగా రక్త పరీక్షలు, బీ.పి, మధుమేహం, మూత్ర, థైరాయిడ్ మొదలైన అన్ని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణి చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉ ండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిళేశ్వర్ రావు, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, డాక్టర్ ప్రతిభ, కుమార్, అనురాధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సెక్యూరిటీ సమస్య ఉన్నా... వారోత్సవాలు జరుగుతున్నా...

# నాప్రజలకోసం విలీన మండలాల్లో పర్యటిస్తున్నా

### ఎమ్మెల్యే శిరీషాదేవి



వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : సెక్యూరిటీసమస్యఉన్నా! వారోత్స వాలు జరుగుతున్నా!నన్ను ఈస్థాయి లో నిలబెట్టిన నావిలీన మండలాల ప్రజల కోసం,నిరంతరం పని చేస్తానని రంపచోడవరం, నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,అన్నారు.మంగళవారం విలీన మండలాల్లోపర్యటించారు. వరరాచంద్రాపురం, మండలంలోని, రేఖపల్లిలో వరదబాధితుల, గుడారాలను,అక్కడి ప్రజలను పరామర్శించి,పలకరించారు.మీ కష్టాల్లో నేను పాలుపంచుకుంటాను, మీకే కష్టం వచ్చినా!బాధ్యతగా తీసుకోని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.మీఇబ్బందులను,మీరు పడే కష్టాలను,కళ్లారాచూశాను. మీకు అండగా ఉంటానని అన్నారు.సహాయ సహకారాలు అందుతున్నాయా! అనిప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ,ఆసాంతం పర్యటన సాగింది.ప్రతీ ఒక్క నిర్వాసిత కుటుంబానికి 3000/-రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే శిరీషాదేవి,తెలిపారు.ఇక్కడ ఉన్న పరిస్థితిని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి,ఐ.టి,మంత్రువర్యులు నారా లోకేష్,దృష్టికి తీసుకువెళ్లి,మీ కష్టాలపరిస్కారానికి కృషి చేస్తానన్నారు.బియ్యం,నిత్యావసరాలు, అందుతున్నాయా అని అడిగితెలుసుకున్నారు.ఈపర్యటనలో తహాశీల్దార్%ఌ%ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎం.డి.వో,పనిద్ర, ఎస్సై నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు,సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు జంగాల మల్లికార్జున రావు,సీనియర్ నాయకులు బొర్ర నరసింహారావు, బొర్ర నరేష్,గొంది చంద్రయ్య,బీరక సూర్యప్రకాశ్ రావు,సోడి వెంకమ్మ,పెందుర్తి సుదర్శన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయం మూడు వేల రూపాయలు,బియ్యాన్ని పోలవరం నిర్వాసిత ప్రజలకు పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే శిరీష దేవి, కలెక్టర్ దినేష్ కుమార్

### - విలీన మండలాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
### - ఎమ్మెల్యే శిరీషదేవి, విజయభాస్కర్



వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : ఎన్డీయే కూటమి ప్రభుత్వం పోలవరం ముంపు బాధితులకు అండగా ఉంటుందని రంపచోడ వరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, తెలుగు యువత అధ్యక్షులు ఉదయ్ భాస్కర్ స్పష్టంచేశారు.మంగళవారం అధికారిక పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్,విలీన మండలాలు, చింతూరు మండలంలోని శబరి ఒడ్డును సందర్శించి,అక్కడి వరద బాధిత కుటుంబాలను ఇంటింటికి తిరిగి పరామర్శించారు.అనంతరం కూనవరం మండలంలోని కోతుల గుట్ట,వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం నిర్వాసిత ప్రజలకు ప్రకటించిన 3000/- రూపాయలను మరియు బియ్యం ప్రజలకు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,చేతులమీదుగా పంపిణీ చేశారు.అనంతరం వరరాచంద్రాపురం మండలంలోని రేఖపల్లివద్ద, నిర్వాసిత ప్రజలు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక గుడారాలను సందర్శించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వసాయాన్ని ప్రభుత్వ అధికారులు అందిస్తారని అందరూ ధైర్యంగా ఉండాలని, మీకుఏకష్టం వచ్చినా!మన ఎన్డీయే కూటమి ప్రభుత్వం,మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మనకు అండగా ఉంటారని, ఎమ్మెల్యే శిరీష దేవి ప్రజలకు ధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పోలవరం ఫ్లడ్ ఇంచార్జ్ సూరజ్, రంపచోడవరం,ప్రాజెక్ట్ ఆఫీసర్ సింహాచలం,చింతూరు ఐ.టీ.డీ.ఏ, ప్రాజెక్ట్ ఆఫీసర్ చైతన్య, ఏ.ఎస్పీ రాహుల్,ఎన్డీఏ కూటమి పార్టీల మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కొమ్మాదిలో యువతిపై దాడి వివరాలు వెల్లడించిన నార్త్ ఏసీపీ సునీల్


### - సీపీ ఆదేశాలు మేరకు పలు టీంలుగా విడదీసి టెక్నికల్ ఎవిడెన్స్ స్వాదీనం చేసుకున్నాం



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : విశాఖ పీఎం పాలెం నార్త్ ఏసిపి సునీల్ మాట్లాడుతూ కొమ్మాదిలో జూలై 22 రాత్రి బొడ్డు దివ్య అనే యువతిపై ఒక వ్యక్తి దాడి చేశాడు బొడ్డు దివ్య అనే యువతి ప్రైవేట్ బ్యాకరీలో పని చేస్తుంది బ్యాకరీ నుంచి టాయిలెట్ కోసం బయటకు వెళ్ళింది. దివ్యపై సురేష్ అనే వ్యక్తి జిమ్ ట్రైనర్ దాడి చేసి సెల్ ఫోన్ ఎత్తుకెళ్లాడు ఈ కేసు విషయమై సీపీ ఆదేశాలు మేరకు పలు టీంలుగా విడదీసి టెక్నికల్ ఎవిడెన్స్ స్వాదీనం చేసుకున్నాం. అమ్మాయి ఫోన్ సత్తిబాబు అనే వ్యక్తికి కొమ్మాది జిమ్ వద్ద దొరికింది సత్తిబాబు చెప్పిన వివరాలను బట్టి సురేష్ స్నేహితుణ్ణి తన ద్వారా సురేష్ కేసును ఇన్వెస్టిగేషన్ చేశాం ఎవిడెన్స్ లు అన్నీ సేకరించి చెవి రెడ్డి సురేష్ ను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆగస్టు 1వ,2వ తేదీలలో 100% పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలి


### - అందరు పెన్షన్ దారులు తమ ఇంటి వద్దనే సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉండాలి
### - ఎం.పి.డి.వో, ఆర్.ఫణీంద్ర




వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వఆదేశాల ప్రకారము ప్రతీ నెల 1 మరియు 2వ తేదీలలోనే ఎట్టి పరిస్థితులలో పెన్షన్ పంపిణీ పూర్తి చేయవలసి ఉందని సచివాలయ సిబ్బంది,వారికి మ్యాప్ చేసిన పెన్షన్ దారులు అందరికీ ఈసమాచారము అందించి ఏఒక్క పెన్షనరును కూడా!విడిచి పెట్టకుండా,అందరికీ 1వ,2వ తేదీలలో పెన్షన్ అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్.ఫణీంద్ర ఆదేశించారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ వరరాచంద్రాపురం,మండలంలో మొం 3724 పెన్షన్లు ఉండగా! వరద ప్రభావం వలన రోడ్లు తెగిపోయిన గ్రామములలో మరియు మరియు సిగ్నల్ సమస్య ఉన్న గ్రామములలో,జిల్లా కలెక్టర్తో సంప్రదించి ప్రత్యేక ప్రణాళికా రూపొందించనున్నామన్నారు. శబరి,గోదావరి,వరదలవలన ఎన్ని అడ్డంకులు వచ్చిన అధిగమించి 100% పెన్షన్లు అందించేలా!కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటం జరిగినదని ఆయన మీడియా తెలియజేశారు.

# గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి

### ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్



తొట్టంబేడు,తెలంగాణ ముచ్చట్లు : తొట్టంబేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ సర్పంచుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలసి శుభ్రమైన త్రాగునీరు, శుభ్రమైన పరిసరాలు ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఎంపీడీవో,ఈవోపీఆర్డి కోరారు.తొట్టంబేడు 2సచివాలయములో సిబ్బందితో మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించిన తర్వాత ( పిఆర్ వన్ ) యాప్ లో రిజిస్ట్రేషన్ చేసి అప్లోడ్ చేయాలి.

# మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి విలేకరుల సమావేశం





**శా మీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు :** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాలయం దేవాలయంలో జరిగిన చోరీ కేసు వారం రోజుల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి కేసును పోలీసులు చేదించారు. మంగళవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్లో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా లో ని రత్నాలయం దేవాలయంలో ఈ నెల 24న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని దేవాలయ చైర్మన్ వెంకటేష్ గుప్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన శామీర్ పేట్ పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో మేడ్చల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు, ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఒకరినీ అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరు గతంలో మేడ్చల్ , శామీర్ పేట్ ,జీనోమ్ వ్యాలీ, పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలు దేవాలయాలలో దొంగతనం చేశారు.వారి వద్దనుండి,70లక్షల విలువైన బంగారం, వెండి, కాంస్య విగ్రహాలతో పాటు రూ, 80వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 4సెల్ ఫోన్లు చోరీ సొత్తును రికవరీ చేసినట్టు డీసిపి కోటిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పెట్ బషీరాబాద్ ఏసిపి రాములు . శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్.శామీర్ పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ నర్సింలు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాలానగర్ రాజు. ఎస్సైలు హారిక. మునీందర్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

## వైద్యాధికారి ప్రవీణ్



**సోమల,తెలంగాణ ముచ్చట్లు :** పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెట్టవేస్తుందని వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పాయలగుట్టలో మంగళవారం సోమల పిహెచ్సి వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి హెచ్ ఓ అమర్నాథ్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆర్డీవో కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల ధర్నా : సీఐటీయూ

**శ్రీకాళహస్తి,తెలంగాణ ముచ్చట్లు :** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10:30 గంటలకు సిఐటియు అనుబంధ సంఘాల స్కీం వర్కర్లు అధికార, రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టనున్నారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా వ్యవహరిస్తున్న కూటమినేతల తీరు తీవ్ర ఆక్షేపణీయమని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న స్కీమ్ వర్కర్ల గళాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా మీడియా మద్దతు కావాలని ఆయన కోరారు.

### జిల్లాలోని అర్హులైన ప్రతి రైతుకు

# రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలి

## - కలెక్టర్ శశాంక





**రంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ అసెంబ్లీ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం వేదిక నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ 2024 – రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతుల ఆధ్వర్యంలో రుణమాఫీ 2024 – రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ,,, తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం నిర్వహించిన ఈ మహోత్తరమైన పండుగగా రైతులు చేసుకుంటున్నారన్నారు.మొదటి, రెండవ విడత రుణామాఫీ వల్ల రైతులందరూ బ్యాంకుల్లో రుణాలు మాఫీ కావడంతో ఒక్క పండుగ మాదిరిగా రైతాంగం భావిస్తుందన్నారు.జిల్లాలో మొదటి విడత గా సుమారు 49,700 రైతులకు గాను 258.18 కోట్ల రూపాయలు కేటాయించగా, రెండవ విడతగా సుమారు 22,915 రైతులకు గాను 218.12 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.ఇప్పటి వరకు దాదాపుగా సుమారు 72, 615 మంది రైతులకు 476.30 కోట్ల రూపాయలు రుణమాఫీ పథకం ద్వారా ప్రభుత్వం జిల్లాకు వెచ్చించిందన్నారు.ఇప్పటి వరకు జరిగిన రుణమాఫీ లో టెక్నికల్ పరంగా ఏదైన రైతుకు రుణమాఫీ అందకపోతే వ్యవసాయ అధికారులు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.రుణమాఫీ అందని రైతులకు అందకపోవడానికి గల కారణాలు తెలుసుకోవడానికి ఆధార్ కార్డ్ తో మండలల్లో వ్యవసాయ అధికారుల వద్ద తెలుసుకోవచ్చన్నారు.అంతే కాకుండా జిల్లా స్థాయిలో, మండల వ్యవసాయ శాఖ స్థాయిలో రైతులకు గ్రీవియెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు గ్రీవియెన్స్ లో 11 వందల అప్లికేషన్స్ వచ్చాయని వాటిని సంబంధిత అధికారులు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నారని తెలిపారు.క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని అర్హులైన ప్రతి రైతుకు రుణం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.బ్యాంక్ అధికారులనుద్దేశించి మాట్లడుతూ జిల్లాలో లక్షలోపు, లక్ష నుండి లక్ష 50 వేల వరకు రుణమాఫీ అర్హులుగా ఉన్న రైతులకు తిరిగి మళ్ళీ పంట రుణాలు ఇచ్చే విధంగా సహకరించాలని బ్యాంక్ అధికారులకు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న రుణమాఫీ కార్యక్రమంలో రైతులకు రుణాలు ఇచ్చే దిశగా ముందుకు వెళ్లాలన్నారు.ఇప్పటి వరకు మాఫీ అయిన రుణాలతో పాటు కాకుండా కొత్తగా కూడా రైతులకు రుణాలు అందించే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా లబ్దిదారులకు రుణమాఫీ చెక్కులను కలెక్టర్ పంపింణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతరెడ్డి, ప్రాధమిక సహకార సంఘం చైర్మన్ లు, డైరెక్టర్లు, రైతుసంఘుల అద్యక్షులు, రైతులు, బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలోని అన్ని హెూటళ్లలో వ్యర్థాలను పారవేసేందుకు రెండు బిన్ల వ్యవస్థ తప్పనిసరి

## - హెూటళ్లలో తినుబండారాలపై ఫిర్యాదులు/ సూచనల పెట్టెను ఏర్పాటు చేయాలి

## - టీటీడీ ఈవో



**తిరుమల, తెలంగాణ ముచ్చట్లు :** తిరుమలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావర ణంలో నాణ్యమైన ఆహారం అందిం చాలనే ఉద్దేశంతో పెద్ద, చిన్న హెూటళ్లతో సహా అన్ని తినుబండా రాల విక్రయ ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించేందుకు రెండు చెత్త బిన్ల వ్యవస్థను నిర్వహించాలని టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల నుండి అభిప్రాయాన్ని పొందడానికి ఫిర్యాదులు/సూచనల పెట్టెను ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో పెద్ద, జనతా క్యాంటీన్లు, ఏపీటీడీసీ హెూటళ్లపై సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలోని అన్ని హెూటళ్లలో చెత్తను తడిచెత్త, పొడి చెత్తగా సేకరించాలన్నారు. తమ హెూటల్ ఆవరణలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. హెూటళ్ళు ఆహార పదార్థాల ధరలతో ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు క్రింది మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఆహార పదార్థాలలో సింథటిక్ రంగులు/ నిషేధించబడిన రంగులు ఉపయోగించలేదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు టేస్ట్ ఎంహేన్సర్ తో చేసిన పదార్థాలు తినరాదు. హెూటల్ లైసెన్స్ పొందిన వారు వాటిని ఎటువంటి సబ్ లీజుకు ఇవ్వలేదు.అదేవిధంగా పెద్ద మరియు జనతా క్యాంటీన్లు తప్పనిసరిగా తమ హెూటళ్ల పేర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి సమర్పించాలన్నారు. “తిరుమలలోని అన్ని క్యాంటీన్‌ల వారికి ఆగస్టు 5 తర్వాత ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ శిక్షణ ఇస్తుందన్నారు.



# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక

## ఐటీడీపీ కోఆర్డినేటర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**నాగలాపురం, తెలంగాణ ముచ్చట్లు :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం గారు అన్నారు. మంగళవారం నాగలాపురం మండలం ఐ టీడీపీ కోఆర్డినేటర్ నెల్సన్ మండేలా జన్మదిన వేడుకలకు సత్యవేడు ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ సందర్భంగా నెల్సన్ మండేలా కు పుట్టిన రోజు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే తినిపించి ఆశీర్వదించారు. అనంతరం మండేలా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో పాటు కూటమిలోని నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగలాపురం తెలుగుదేశం పార్టీ మండల శ్రీనివాస్ యాదవ్ సెలవు కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# రేషన్ షాపును మారిస్తే ఊరుకునేది లేదు

## - గంటా వారి పల్లి గ్రామస్తులు



**తెలంగాణ ముచ్చట్లు :** వెదురు కుప్పం మండలం జక్కదాన పంచాయతీ గంటా వారి పల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా తమ గ్రామంలోని రేషన్ షాప్ ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వ మారిన వెంటనే ఈ షాపుని కార్డుదారులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని మండలంలోని గంటవారిపల్లె గ్రామానికి చెందిన హార్డుదారులు మంగళవారం వెదురుకుప్పం తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు గ్రామంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయకుండా కేవలం 20 కార్డులు కూడా లేని గ్రామంలో షాపుని తరలించడం ఎంతవరకు సబబు అన్నారు ముని రెడ్డి గారి పల్లి లో సరుకులు పొందాలంటే %మీుఖప్ట్రఅశ్రీుఖ శ్రీశీప్త్రుఖతీఎబశ్రీబ% తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు లవారిపల్లె బొట్లవారిపల్లె ఆదిఆంధ్ర వాడు నుంచి తీసుకోవాలంటే మూడు కిలోమీటర్ల నడిచి వెళ్లాలని మాకు అసౌకర్యంగా ఉందని వాపోయారు గంట వారి పల్లె గ్రామంలోని రేషన్ షాపు నుంచి కార్డుదారులకు అనుకూలంగా అందుబాటులో సరుకుల పంపిణీ చేయాలని కోరారు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు విచారణ చేసి నివేదికలు సమర్పించాలని వీఆర్వోను ఆదేశించిన తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న గంట వారి పల్లి గ్రామస్తులు ఇవ్వడం జరిగింది.

# మురికి నీటి కాలువలు శుభ్రం చేసిన పారిశుధ్య సిబ్బంది



**బైరెడ్డిపల్లి తెలంగాణ ముచ్చట్లు :** బైరెడ్డిపల్లి మండలంలోని లక్కనపల్లి పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల మునుపు నుండి పేరుకుపోయిన మురికినీటి కాలువలను వెంటనే మరమ్మతులు నిర్వహించాలని సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వచ్చారు. కార్యదర్శిసుబ్రహ్మణ్యం స్పందించి మంగళవారం గ్రామ పురవీధులలోని కాలువలు దగ్గరుండి క్లీన్ చేయించారు. గ్రామస్తుల అనారోగ్యం పాలు కాకుండా చర్యలు చేపట్టినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక

## ఐటీడీపీ కోఆర్డినేటర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం




నాగలాపురం,తెలంగాణ ముచ్చట్లు :కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం నాగలాపురం మండలం ఐ టీడీపీ కోఆర్డినేటర్ నెల్సన్ మండేలా జన్మదిన వేడుకలకు సత్యవేడు ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ సందర్భంగా నెల్సన్ మండేలా కు పుట్టిన రోజు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే తినిపించి ఆశీర్వదించారు. అనంతరం మండేలా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో పాటు కూటమిలోని నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగలాపురం తెలుగుదేశం పార్టీ మండల శ్రీనివాస్ యాదవ్ సెలవు కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట


## వైద్యాధికారి ప్రవీణ్



సోమల, తెలంగాణ ముచ్చట్లు : పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెట్టవేస్తుందని వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పాయలగుట్టలో మంగళవారం సోమల పిహెచ్సి వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి హెచ్ ఓ అమర్నాథ్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి

## ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్



తొట్టంబేడు, తెలంగాణ ముచ్చట్లు : తొట్టంబేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ సర్పంచుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలసి శుభ్రమైన త్రాగునీరు, శుభ్రమైన పరిసరాలు ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఎంపీడీవో,ఈవోపీఆర్డి కోరారు.తొట్టంబేడు 2సచివాలయములో సిబ్బందితో మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించిన తర్వాత ( పిఆర్ వన్ ) యాప్ లో రిజిస్ట్రేషన్ చేసి అప్లోడ్ చేయాలి. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ విషయంలో శ్రద్ధ వహించాలని ఈవోపీఆర్డి కోరారు.అదేవిధంగా ఆగస్టు ఒకటవ తేదీన పంపిణీ చేయవలసిన పెన్షన్లు సచివాలయ సిబ్బంది అందరూ ఉదయం 6.00 గంటలకే నేరుగా ఇల్లు వద్దకే వెళ్లి పంపిణీ చేయవలసినదిగా ఎంపీడీవో సూచించారు. మండలంలో మొత్తము 6447 పెన్షన్లు, వీటికి సంబంధించి రెండు కోట్ల 87 లక్షల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే గొప్పవ్యక్తులు ఉపాధ్యాయులు

## - విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్






పూతలపట్టు, తెలంగాణ ముచ్చట్లు : విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే గొప్ప నైపుణ్యం కలిగిన వారే ఉపాధ్యాయులని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ అన్నారు. పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకం ఆగరంపల్లె ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహి స్తున్న శిక్ష సప్తహ లో భాగంగా శుభదిన్ భోజన్ కా ం ్ య ్ర క ్ వ ా ని క ి మంగళవారంఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యేగా నేను అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపాడు. విద్యార్థులు ఏ ఏ రంగాల్లో నైపుణ్యం ఉన్నారు వారిని గుర్తించి ఆయా రంగాలను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు పేదరికం శాపం కాకూడదని తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలకుదీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తానని దీనికి ఉపాధ్యాయులు కూడా సహకరించాలని తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు.పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు లేవని హెచ్ఎం చంద్రశేఖర్ రాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చిత్తూరు సీఈఓ తో మాట్లాడి బాలికలకు మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలని వాటికి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో సహకరించిన ప్రజాప్రతినిధులకు పూర్వ విద్యార్థులకు దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు రాజకీయాలకు సంబంధం లేకుండా ఎవరైనా సహాయ సహకారాలు అందించవచ్చని తెలిపారు. కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు దాతల ద్వారాపాఠశాల అభివృద్ధికి ఎంత కృషి చేశాడని ఎమ్మెల్యే ఆయన అభినందించాడు మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ స్థాయికి ఎదిగానని ఆయన విద్యార్థి దశను గుర్తు చేసుకుని విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు.పూర్వ విద్యార్థిజనసేన నాయకుడు మహేష్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ చిన్న వయసు నుండి పేదరికంలో గడిపి ప్రభుత్వ పాఠశాల చదివి స్వయంకృషితో పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలందించి ప్రస్తుతం ప్రజలకు సేవ చేయడానికి మన ముందుకు ఎమ్మెల్యేగా వచ్చాడని ఆయన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రుశేంద్రబాబు.దామోదర్ నాయుడు మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు మాజీ కానిపాకం చైర్మన్ మనీ నాయుడు మండల టిడిపికన్వీనర్ గిరిధర్ నాయుడు మాజీ జడ్పిటిసి లతా. టిడిపి జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు హరిబాబు నాయుడు. ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు బిజెపి జనసేన టిడిపి నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లకు,రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిన మద్దిశెట్టి

## మద్దిశెట్టి ని సన్మానించిన సుజాతనగర్ గ్రామస్తులు



సుజాతనగర్, తెలంగాణ ముచ్చట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండల పరిధిలోని కొత్త అంజనాపురం,పాత అంజనాపురం గ్రామ పంచాయితీల పరిధిలోని 250 ఇళ్లు గతంలో ఇందిరమ్మ కాలనీలో కట్టిన ఇల్లు శ్లాబులు వెలిసి నీళ్లు పడుతున్నాయి అని భద్రాద్రి డిసిసి జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామేలుకు వీడియో తీసి పంపడం జరిగింది. ఆ మరుసటి రోజు ఆ బాధితులకు తీసుకొని మద్దిశెట్టి సామేలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ని కలవడం జరిగింది.వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ సుజాత నగర్ ఎమ్మార్వో కి లేఖ రాసి ఆ ఇళ్లను సర్వే చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నేడు తహసిల్దార్ కార్యాలయ ఆర్ఐ మరియు సర్వేయర్ వచ్చి పరిశీలించి ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉంది అని చెప్పడం జరిగింది.మంగళవారం నాడు డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామేలు సుజాత నగర్ గ్రామస్తులు సన్మానించి మా సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినందుకు ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ ఈ విషయాన్ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



గూడూరు డివిజన్ ఇంచార్జ్, తెలంగాణ ముచ్చట్లు : నెల్లూరు నుండి సూళ్లూరుపేటకు బైక్లో వస్తూ తన గమ్యానికి అతిసమీపంలోసూళ్లూరుపేటపట్టణంలోని వి ఏ పీకే థియేటర్ వద్ద ఆగి ఉన్న లారీని బైక్తోఢీకొట్టిఘటన స్థలంలోనేమృత్యువాత పడిన సంఘటన సంఘటన చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే మృతుడు అన్నమయ్య జిల్లా నగరిపాడు గ్రామానికి చెందిన మల్లీ శెట్టి నరేంద్ర(35)గాగుర్తింపు. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్నిసూళ్లూరుపేట ప్రభుత్వఆసుపత్రికిపోస్టుమార్టంనిమిత్తంతరలించారు.



# త్రాగునీటి వసతి కల్పించండి

సోమల, తెలంగాణ ముచ్చట్లు :సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ లోని పాయలగుట్ట గ్రామంలో మౌలిక వసతులు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్నది 10 కుటుంబాలు 35 మంది లోపు జనాభా అయినా ఈ గ్రామానికి సరైన తాగునీటి వసతి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. త్రాగునీటి కోసం వ్యవసాయ పోర్లు వద్దకు పోయి తెచ్చుకోవాల్సి వస్తుందని తెలుపుతున్నారు. నీటి మట్టం తగ్గిపోవడంతో గ్రామంలో బోరు ఉన్న అందులో నీరు గ్రామానికి సరిపడే అంత నీరు రాలేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# విద్యార్థులతో సహపంక్తి భోజనం




సోమల, తెలంగాణ ముచ్చట్లు : సోమల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించారు.శుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శ్రీరాములు, శివ రత్నమ్మ, ఎల్లయ్య, హరినాథ్, కరుణానిధి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రం ఇన్చార్జ తహశీల్దార్గా శ్రీనివాసరావు



రామసముద్రం, తెలంగాణ ముచ్చట్లు :రామసముద్రం ఇన్చార్జ్ తహశీల్దార్గా డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలకు వచ్చిన తహశీల్దార్ శ్రీనివాసులు నాలుగు రోజుల క్రితం తిరిగి బదిలీపై అనంతపురం జిల్లా కూడేరుకు వెళ్లారు. దీంతో డీటీకి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మదనపల్లె సబ్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# నేడు ఆర్డీవో కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల ధర్నా

## సీఐటీయూ

శ్రీకాళహస్తి, తెలంగాణ ముచ్చట్లు : శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10:30 గంటలకు సిఐటియు అనుబంధ సంఘాల స్కీం వర్కర్లు అధికార, రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టనున్నారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా వ్యవహరిస్తున్న కూటమినేతల తీరు తీవ్ర ఆక్షేపణీయమని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న స్కీమ్ వర్కర్ల గళాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా మీడియా మద్దతు కావాలని ఆయన కోరారు.

# సినిమా న్యూస్



# హెబ్బా.. ఆ గ్లామర్ డోస్ అస్సలు తగ్గలే



హెబ్బా పటేల్.. ఈ బ్యూటీకి యూత్ లో సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్ ట్యాగ్ ను దక్కించుకోనప్పటికీ క్రేజ్ మాత్రం సొంతం చేసుకుంది. కుమారి 21 ఎఫ్ మూవీతో కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది. అయితే సుమారు పదేళ్ల క్రితం అధ్యక్ష మూవీతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన హెబ్బా.. అలా ఎలా మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కుమారి 21 ఎఫ్ సినిమాలో తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో ఆడియన్స్ ను అలరించింది. ఆ సినిమా తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావు చిన్నవాడ, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, అందగాడు, మిస్టర్, 24 కిస్సెస్ తో పాటు అనేక సినిమాల్లో నటించింది. కానీ అనుకున్నంత స్థాయిలో హిట్లు సాధించలేకపోయింది. ఇక ఓదెల రైల్వే స్టేషన్ మూవీలో అదిరిపోయే రోల్ చేసి మంచి హిట్ అందుకుంది. ఇటీవల గీత, శాసనసభ, హనీమూన్ ఎక్స్ ప్రెస్ చిత్రాల్లో నటించింది. ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది హెబ్బా పటేల్. ఎప్పటికప్పుడు తన పర్సనల్ తో పాటు సినిమా అప్డేట్స్ ను షేర్ చేసుకుంటూ ఉంటోంది. పిక్స్ తో పాటు డ్యాన్స్ వీడియోలు పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. అదిరిపోయే ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తూ అలరిస్తుంటోంది. రకరకాల డ్రెస్సుల్లో సూపర్ పోజులు ఇచ్చి మైమరిపిస్తుంటోంది. పొట్టి బట్టల్లో ఫిదా చేస్తూ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనే ఉంటోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది అమ్మడు. సింపుల్ లెహంగా వేసుకుని వయ్యారాలు ఒలకబోసింది. అదిరిపోయిన డ్రెస్ తో హొయలు ఒలికించింది. రకరకాల పోజులు ఇస్తూ ఫిదా చేసింది. డీసెంట్ గా కనిపిస్తూనే గ్లోయింగ్ స్కిన్ తో మాయ చేసింది. క్రేజీ ఇయర్ రింగ్స్ అమ్మడు అందాన్ని మరింత పెంచాయి. హెబ్బా పోస్ట్ చేసిన పిక్స్.. క్షణాల్లో వైరల్ అయిపోయాయి. లైకులు కొడుతూ ఫోటోలు తెగ షేర్ చేస్తున్నారు నెటిజన్లు, అభిమానులు. లవ్ అండ్ ఫైర్ ఎమోజీలను కామెంట్స్ గా పెడుతున్నారు.

# ఆన్ స్క్రీన్ అలా.. ఆఫ్ స్క్రీన్ ఇలా.. అమ్మడు కుమ్మేస్తుంది..!



టాలీవుడ్ లో నెక్స్ట్ టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఎవరికి అంటే ఎక్కువ శాతం ఆడియన్స్ ఎంపిక చేసుకునే పేరు మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి ఆ సినిమా నుంచి వస్తున్న ప్రతి ఆఫర్ ను చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. ఖిలాడి, హిట్ 2 ఇలా ఓ పక్క యువ హీరోల సరసన చేస్తూనే మహేష్ లాంటి స్టార్ సినిమాలో చిన్న పాత్రను సైతం ఎలాంటి డౌట్లు లేకుండా చేసింది. తెలుగులో అమ్మడి కెరీర్ ఇలా ఉంటే కోలీవుడ్ లో మాత్రం స్టార్స్ తో జత కట్టేస్తుంది. దళపతి విజయ్ గోట్ లో అమ్మడు ఫిమేల్ లీడ్ గా నటించింది. ప్రస్తుతం తెలుగులో కూడా విక్టరీ వెంకటేష్, అనీల్ రావిపుడి కాంబో సినిమాతో పాటుగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సినిమాలో కూడా నటిస్తుంది. విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ సినిమాలో కూడా మీనాక్షి నటించింది. ఐతే ఓ పక్క సినిమాలతో అదరగొట్టేస్తున్న అమ్మడు ఆఫ్ స్క్రీన్ ఫోటో షూట్స్ తో కూడా వారెవా అనిపిస్తుంది. మీనాక్షి షేర్ చేస్తున్న ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. తన న్యాచురల్ లుక్స్ తో కుర్రాళ్ల హృదయాలను గిలిగింతలు పెట్టేస్తుంది అమ్మడు. తెర మీద అందంగా కనిపించిన ప్రతి ఒక్కరు ఆఫ్ స్క్రీన్ లో ఆ మ్యాజిక్ కనిపించదు కానీ మీనాక్షి మాత్రం తెర మీద కన్నా ఆఫ్ స్క్రీన్ ఫోటో షూట్స్ లో మరింత అందంగా కనిపిస్తుంది. లేటెస్ట్ గా విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ గ్లింప్స్ రిలీజ్ టైంలో కూడా తన లుక్స్ తో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసింది మీనాక్షి. శారీ లో అమ్మడు అందాలను చూసేందుకు రెండు కళ్లు సరిపోలేదంటే నమ్మాల్సిందే అనేలా ఉంది. ఆన్ అండ్ ఆఫ్ స్క్రీన్ మీనాక్షి చేస్తున్న ఈ మ్యాజిక్ చూసిన ఎవరైనా సరే కచ్చితంగా అమ్మడు టాప్ రేంజ్ కి వెళ్తుందని ఒప్పుకుంటారు. రాబోతున్న సినిమాలన్నీ భారీ అంచనాలతో వస్తున్నావే కాబట్టి మీనాక్షి కోరుకునే స్టార్ క్రేజ్ దక్కుతుందేమో చూడాలి. ఎవరో ఇవ్వడం కాదు ఆ ఇమేజ్ వచ్చే దాకా మీనాక్షి కూడా ఎక్కడ తగ్గేలా లేదని అనిపిస్తుంది.

# పూనమ్ బజ్వా.. క్రేజీ పిక్స్ తో మాయ!



అందం, అభి నయం సమపాళ్లలో ఉన్నా.. సరైన ఆఫర్లు అందుకోలేక సైలెంట్ అయిన వారిలో ఫేమస్ హీరోయిన్ పూనమ్ బజ్వా ఒకరన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో కొన్నేళ్ల పాటు సందడి చేసిన ముద్దుగుమ్మ.. తెలుగు సినిమాల్లో కనిపించి రెండేళ్లు అవుతుంది. ఇప్పుడు అవకాశాలు కూడా ఆమెకు రావడం లేదు. చివరగా సీనియర్ ఎన్టీఆర్ కథానాయకుడు మూవీలో కనిపిం చింది. ఇప్పుడు తెలుగులో మళ్లీ రీఎంట్రీ ఇచ్చి ఆఫర్లు అందుకోవాలని చూస్తోంది అమ్మడు. మోడల్ గా ఫుల్ పాపులర్ అయిన పూనమ్.. మొదటి సినిమా అనే మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ప్రేమంటే ఇంతే, బాస్, వేడుక, పరుగు సినిమాల్లో నటించింది. కానీ సరైన హిట్లు అందుకోలేకపోయింది. ఆ తర్వాత కోలీవుడ్, మాలీవుడ్, శాండిల్ వుడ్ లో పలు చిత్రాలు చేసి అలరించింది. 2022లో పతోన్పథం నూట్టండు, మే హూమ్ మూసా, గురుమూర్తి సినిమాలు చేసిన పూనమ్.. ఇప్పటి వరకు మరో మూవీలో నటించలేదు. చిన్న గ్యాప్ తీసుకున్న బ్యూటీ.. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలతో బిజీ అయ్యేందుకు సిద్ధమవుతోంది. ఆ మధ్య తన బాయ్ ఫ్రెండ్ ను పరిచయం చేసింది. పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పింది. కానీ ఇప్పటి వరకు పెళ్లి కహానీ అనౌన్స్ చేయలేదు. కెరీర్ సంగతి ఎలా ఉన్నా.. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా సందడే వేరు. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఉంటోంది. తన పర్సనల్ అప్డేట్స్ తోపాటు వెకేషన్ కు వెళ్లి పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. ఇన్ స్టాగ్రామ్ లో %బూాఖ వీజు% పేరుతో చిట్ చాట్ సెషన్స్ నిర్వహిస్తుంటోంది. ఆ సమయంలో నెటిజన్లు అడిగిన పలు క్వశ్చన్స్ కు ఆన్సర్లు ఇస్తూ టచ్ లో ఉంటోంది. యోగాతోపాటు జిమ్ చేస్తున్న పిక్స్, వీడియోస్ ను పోస్ట్ చేస్తూనే ఉంటుంది. గ్లామర్ డోస్ పెంచి మరీ అలరిస్తుంటోంది.

# నిర్మాతని గౌరవించని హీరో జీవితంలో ఎదగడు!





సినీ ఇండస్ట్రీలో ఒక సినిమా సక్సెస్ అయితే అందరూ ఎక్కువగా హీరో హీరోయిన్ల గురించి మాట్లాడుకుంటారు.. డైరెక్టర్ గొప్పతనం చెప్తారు.. కానీ సినిమా మొత్తానికి వెన్నుపూసలా నిలబడి ఎంతో కష్టపడ్డా నిర్మాతల గురించి చాలా తక్కువ మంది ఆలోచిస్తారు. అలాంటిది ఒక నిర్మాత తన సినిమాలో నటించిన హీరో హీరోయిన్ల పై తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అశోక్ సెల్వన్, అవంతిక మిశ్రా జంటగా తిరుమలై నిర్మించిన చిత్రం 'ఎమక్కు తొళిల్ రొమాన్స్' ఆడియో, ట్రైలర్ విడుదల సందర్భంగా నిర్మాత తన సినిమాలో నటించిన హీరో హీరోయిన్లపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో .. ఆ నిర్మాత ఆవేదన నిజమే కదా అని ఎందరో స్పందిస్తున్నారు. మరి ఇంతకీ అసలు ఏం జరిగిందో తెలుసుకుందాం పదండి.. నిర్మాతను విస్మరించిన ఏ నటుడు కూడా తన కెరీర్ లో ఎదిగిన సందర్భం లేదు అని తిరుమలై పేర్కొన్నారు. టీ క్రియేషన్స్ బ్యానర్ పై తిరుమలై నిర్మాణ సారథ్యంలో అశోక్ సెల్వన్, అవంతిక మిశ్రా జంటగా నిర్మించిన చిత్రం 'ఎమక్కు తొళిల్ రొమాన్స్'. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ విడుదల వేడుకలో నిర్మాత మండలికి చెందిన ముఖ్య నేతలతో పాటు ఫెప్సీ అధ్యక్షుడు ఆర్కె. సెల్వమణి, మరికొందరు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. అయితే ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటించిన అశోక్ సెల్వన్, అవంతిక మిశ్రా మాత్రం ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఈ సందర్భంగా తీవ్ర మనస్థాపానికి గురి అయిన నిర్మాత.. చిత్రాన్ని పూర్తి చేయడం కోసం మూడు సంవత్సరాల పాటు హీరో హీరోయిన్లను గాలించి అలసిపోయాను అని పేర్కొన్నారు. హీరోకి ఇవ్వవలసిన డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన సినిమాకి సహకరించలేదని ఈ సందర్భంగా నిర్మాత ఆవేదన వ్యక్తం చేశారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com